విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 24 ఆగస్టు 2025 8 పేజీలు

ఎగసిన ఎర్ర కెరటం

- ఒంగోలులో కదం తొక్కిన కామ్రేడ్‌లు
- వేలాది మందితో భారీ ప్రదర్శన
- ఆకట్టుకున్న కళా రూపాలు
- అడుగడుగునా జన హారతులు
- 'సురవరం' మృతికి ఘన నివాళులర్పించిన సభ
- ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధమవ్వాలి
- సీపీఐ అగ్రనేతలు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పోరాటాల పురిటిగడ్డ అయిన ఒంగోలులో కమ్యూనిస్టులు కదం తొక్కారు. ఒంగోలు నగరమంతా ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. రాష్ట్రం నలుమూలల నుంచి సీపీఐ శ్రేణులు వేలాది మంది ఒంగోలు తరలివచ్చారు. ఎర్రజెండా చేతపట్టి ఒంగోలులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ వేషధారణలతో మహా ప్రదర్శన అగ్రభాగాన ప్రదర్శనలు చేస్తూ ఉత్సాహ భరిత వాతావరణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినదించారు. సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు శనివారం సాయంత్రం ప్రారంభించారు. స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని మునిసిపల్ హైస్కూల్ నుంచి కలెక్టరేట్, ట్రంక్‌రోడ్డు, బాపూజీ కాంప్లెక్స్ అద్దంకి బస్టాండ్ ఆర్టీసి బస్టాండ్ మీదుగా కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలోని మునిసిపల్ గ్రౌండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీ అగ్రభాగాన సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, ఏఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీవీ సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య నడిచారు. ర్యాలీ ప్రారంభం నుంచి సీపీఐ అభిమానులు ప్రధాన కూడళ్లలో సీపీఐ అభిమానులు, సానుభూతి పరులు అగ్రనేతలపైన పూలవర్షం కురిపించారు. రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగుతూ ముందుకు సాగింది. ప్రజా నాట్యమండలి కళాకారులు వివిధ వేషధారణలలో ర్యాలీ అగ్ర భాగాన ప్రదర్శించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి

మిగతా 2 లో ...

హామీలు అమలు చేస్తున్నాం..

మంత్రి డి ఎస్ బివి స్వామి స్పష్టీకరణ

విశాలాంధ్ర-కొండేపి : ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనే స్వామి అన్నారు. స్థానిక కామేపల్లి రోడ్డులోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రి పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నేతలు నివాళు లర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హమీలన్నీ సూపర్ పాస్ట్ గా అమలు చేస్తున్నాం. ఫించన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా తల్లికి వందనం ఇచ్చాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మహిళలకు అనంతపురం జిల్లా వరకు ఆయా జిల్లాల్లోని ప్రధాన్యత కలిగిన కళా రూపాలను ర్యాలీ అగ్రభాగాన ప్రదర్శిస్తూ ర్యాలీ సాగగా

మిగతా 2 లో ...

టంగుటూరి ప్రకాశం పంతులు నేటి సమాజానికి మార్గదర్శి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : నేటి సమాజానికి టంగుటూరి ప్రకాశం పంతులు మార్గదర్శకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్‌లోని పిజీఆర్ఎస్ హాల్లో శనివారం జరిగాయి.ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి ప్రకాశం పంతులు సేవలు అనుసరణీయమని కలెక్టర్ అన్నారు.అత్యంత పేదరిక కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు బంధువుల ఇంట్లో ఉండి చదువుకున్నారని తెలిపారు. ఆయన తెలివితేటలను గుర్తించిన ఆ ఉపాధ్యాయుడు తనతోపాటు రాజమండ్రికి తీసుకువెళ్లారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ పాల్గొన్నారు.

వ్యాపారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత 3 లో..

పొగాకు పంట సాగు తాత్కాలికంగా నిషేధం 6 లో..

ఒంగోలులో మహాసభలకు తరలిన పార్టీ శ్రేణులు 8 లో..

ఎగసిన ఎర్ర కెరటం

(మొదటిపేజీ తరువాయి)

కళాకారులు ప్రదర్శిస్తున్న నృత్య రూపాలు చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. నెల్లూరు బస్టాండ్ నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు ర్యాలీ క్రమశిక్షణగా రెడ్‌షర్ట్ వలంటీర్లు జెండాలు చేతబూనగా, మహిళలు ఎర్రటి చీరలు ధరించి ర్యాలీలు అగ్రభాగాన నిలిచారు. కొంతమంది మహిళలు గొడుగుపై సీపీఐ గుర్తులతో తయారు చేయించిన గొడుగులతో ర్యాలీలో పాల్గొనగా ర్యాలీకే వన్నె తెచ్చాయి. శ్రీకాకుళం ప్రాంతంలోని గిరిజనుల వేషధారణ నృత్యాలు ర్యాలీలో ఆకట్టుకున్నాయి. డప్పుల నృత్యంతో పాటు భగత్‌సింగ్, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, సుభాష్‌చంద్రబోష్ నేతల వేషధారణలతో చిన్నారులు ర్యాలీలో పాల్గొన్నారు. వీరిని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ దగ్గరకు తీసుకొని అభినందించారు. మరోపక్క లెనిన్ వేషధారణలో ర్యాలీలో ముందుకు సాగిన వ్యక్తిపై అందరిచూపు పడింది. మొట్టమొదటి సారి రాష్ట్ర మహాసభ జరుపుకుంటున్న ఒంగోలులో గతంలో ఎన్నడూ జరగని విధంగా ర్యాలీ నిర్వహించారు. ఎర్రదండు అంతా కదిలి ఒంగోలులోనే కదం తొక్కినట్లు ఒంగోలు ప్రాంతమంతా ఎరుపెక్కింది. ఇతర రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకుల దృష్టి అంతా సీపీఐ మహా ప్రదర్శనపై దృష్టి మల్లే విధంగా ప్రదర్శన నిర్వహించడం అందరూ విశేషంగా చెప్పుకున్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలోని మునిసిపల్ స్థలంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొన్నారు. సభకు ముందు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డికి సభ ఘనమైన నివాళులు అర్పించింది. కార్యదర్శి వర్గ సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం పొంచివుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ పార్లమెంట్‌లో ప్రజల హక్కులను కూడా కాలరాసే విధంగా ఎన్డీఏ నేతలు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ పదేపదే భారతదేశాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తుంటే మోడి ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. పక్కనున్న చైనా దేశం ట్రంప్ మాటలకు వ్యతిరేకంగా బదులిస్తుంటే భారత ప్రధాని మాత్రం ట్రంప్‌కు భయపడి వ్యవహరించడం దేనికి సంకేతం ఇస్తుందని అన్నారు. మరోపక్క ఆపరేషన్ కగాన్ పేరుతో నక్సలైట్లను వేరివేయడం, అమాయకులైన గిరిజనులను మట్టికరిపించడం ఏమిటని ప్రశ్నించారు. నక్సలైట్లను అయితే చంపగలడేమో కానీ నక్సలిజాన్ని మాత్రం చంపలేరని పేర్కొన్నారు. ఈ దేశంలో అసమానతలు, పేదరికం అంటరానితనం ఉన్నంతకాలం నక్సలిజం, ఎర్రజెండా, కమ్యూనిజం ఉంటుందని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల నేతలు మోది భజన చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారు ఉందని చెబుతున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. గడిచిన ఏడాదిలో ఒకలక్షా 70 వేల కోట్లు అప్పులు మాత్రం చేశారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకంటే దానిపై ఆపడానికి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి భయపడుతున్నారని తెలిపారు. మరోపక్క విభజన చట్టంలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. దీనికి తోడు ఈ రాష్ట్రంలో మూడు పంటలు పండించే భూములను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు చంద్రబాబు నాయుడు పూనుకున్నారని అన్నారు. పలాస, కరేడు భూములతో పాటు చివరకు అమరావతిలో కూడా మరో 30 వేల ఎకరాలు భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని హెచ్చరించారు. వేదికపై సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య అందరినీ ఆహ్వానించగా ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాల నాగేశ్వరరావు, జె వి వి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, పి హరినాథ్ రెడ్డి, జి ఓబులేసు, పి రామచంద్రయ్య, జగదీష్, కే వి వి ప్రసాద్, జంగాల అజయ్ కుమార్, డేగ ప్రభాకర్, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్రశేఖర్, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళారూపాలు :

ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రా నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కోశాధికారి పిచ్చయ్య, గుర్రప్ప, నజీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళారూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా చిన్నారుల నృత్య రూపకాలు, కళాకారుల పాటలు, కోలాటాలు, డప్పు నృత్యాలు, జానపద కళారూపాలు, ఎర్రజెండా పాటలు ప్రజలను చైతన్య పరుస్తూ, ఆలోచనలు రేకేత్తిస్తూ, ఉర్రూతలూగించాయి. కళాకారులు నిర్వహించిన ఆట, పాట, మాట ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచేలా, చెరగని ముద్రలు వేసేలా కళారూపాలు ప్రదర్శించారు.



స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం కావాలి

– కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కలెక్టరేట్ ప్రాంగణం 57 ఎకరాల మేర భూమి ఉందని ఈ ప్రాంతాన్ని అంతా కూడా శుభ్రం చేయడానికి చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలన్నారు.

హామీలు అమలు చేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

ఉచిత బస్సు ప్రయాణం, మెగా డిఎస్సి ఇలా అన్ని హామీలు అమలు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి అభ్యర్థులు గెలవాలి. పింఛన్లపై వైసీపీ,బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. ఫించన్ల వేరిఫికేషన్ మాత్రమే జరుగుతోంది, తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు తీసుకుంటున్న అనర్హుల పింఛన్లు మాత్రమే తొలగించడం జరుగుతుంది. అర్హత కలిగిన ఏ ఒక్కరి పింఛన్ తొలగించం, అర్హులందరికీ ఫించన్లు ఇస్తాం. వైసీపీ హయాంలోనే కక్షపూరితంగా హౌస్ హోల్డ్ మ్యాప్ లో వేరే వ్యక్తులను చేర్చి పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారు. వైసీపీ నాయకుల మాదిరి మేం తప్పుడు పనులు చెయ్యం. 2014 - 19 నీరు చెట్టు బిల్లులు విడుదల చేశాం, రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలపై గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇవ్వడం వల్లే కేంద్రం హౌసింగ్ బిల్లులు ఇవ్వలేదు, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి లబ్ధిదారులందరికీ న్యాయం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మరియు ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

వ్యాపారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-దర్శి : ఆక్రమణల తొలగింపుల నేపథ్యంలో శనివారం వ్యాపారులు మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులతో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆక్రమణలు తొలగింపు పేరుతో వ్యాపారులను నష్టపెట్టవద్దని వ్యాపారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత నివ్వాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ స్పష్టం చేశారు. అభివృద్ధిలో వ్యాపారుల పాత్ర కీలకమని ఆమె వివరించారు. అయితే పెరుగుతున్న నగరం మున్సిపాలిటీగా రూపుదిద్దుకున్న క్రమంలో దర్శి అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అందరూ సహ కారంతో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలని ఈ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు డాక్టర్ లక్ష్మీ వ్యాపా రులకు వివరించారు. వ్యాపారుల ప్రయోజనాలకు కాపాడుతూనే అభివృద్ధి ముందుకు తీసుకువెళ్లాలని అధికారులను సూచించారు. గడియార స్తంభం సెంటర్లో ఆక్రమణలతో కొంత ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతున్న విషయం వాస్తవమని అందుకు వ్యాపారులు కూడా సహకరించి తమ తోపుడుబండ్లను ముందుకు వచ్చిన షాపులను వెనక్కి పెట్టుకొని అధికారులకు సహకరించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతలో మేము సైతం అంటూ ముందుకు రావాలని ఆమె కోరారు. డ్రైన్ దాటి ఎవరు ముందుకు పెట్టుకోవద్దని మీ అందరి తరపున అధికారులను నేను ఒకటే కోరుతున్నానని ఎవరిని ఆక్రమణల పేరుతో విధ్వంసం వద్దని స్వచ్ఛందంగా డ్రైను వెనక వైపునే వ్యాపారాలు తమ వ్యాపారాలు కొనసాగిస్తారని హామీ ఇస్తున్నట్లు వ్యాపారుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గత వైసిపి ప్రభుత్వం ఆక్రమణలు తొలగింపు పేరుతో అక్రమ వసూళ్ల తమ దృష్టిలో ఉన్నాయని మన కూటమి ప్రభుత్వంలో అలాంటి వసూళ్ల విధ్వంసంకు తావు లేదని అభివృద్ధి కోసం వ్యాపారులను ఒప్పించి ఆక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. వ్యాపారులు తమ సాధక బాధకాలను గతంలో జరిగిన ఆక్రమణలు తొలగింపులో తప్పిదాలను తెలియజేశారు. దీనిపై డాక్టర్ లక్ష్మి సానుకూలంగా స్పందించి వ్యాపారుల ప్రయోజనాల కోసం నేను నిలబడతామని మీ తరపున మీ ప్రతినిధిగా ప్రజల ప్రయోజనాలు కాపాడటమే తనకు ముఖ్యమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి ఎస్సై మురళి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ వై మహేష్, సంఘసేవకులు జి.వి. రత్నం గారు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని స్థానిక శాఖా గ్రంధాలయంలో శనివారం స్వాతంత్ర సమరయోధులు ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

పంచాయితీ కార్యాలయంలో : మండల కేంద్రమైన టంగుటూరులోని పంచా యతీ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి హరిబాబు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి హరి బాబు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి తన గుండెని చూపించి ధైర్యాన్ని చాటిన వ్యక్తి ప్రకాశం పంతులని అన్నారు. పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

- డ్రోన్ కెమెరాల నిఘాలో ఉత్సవాలు, సీఐ భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించుకోవాలని సీఐ ఎం భీమనాయక్ అన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్,కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాలు మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి మండపాలు నిర్వహణ దారులతో శాంతి కమిటీ సమావేశం ఎస్ఐ టి.అశోక్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఐ భీమ నాయక్ మాట్లాడుతూ మండపాలకు విద్యుత్తు, పోలీస అను మతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలి. అంతేకాకుండా మండపాలల్లో తప్పని సరిగా సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి. ముస్లిం నమాజ్ సమయంలో తప్పనిసరిగా విగ్రహం దగ్గర పాటలను ఆపాలని తెలిపారు. నిమజ్జన సమయంలో డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘాఉంటుందని, ఆకతాయిలు ఎటువంటి అల్లర్లుసృష్టించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరవింద ఒడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, మండపాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టంగుటూరి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-తాళ్లూరు: పౌరుషం, త్యాగం, ప్రతి భకు ప్రతీకగా నిలిచిన టంగుటూరి ప్రకాశం పంతులు నేటి యువతకు ఆదర్శమనివక్తలు అన్నారు. స్థానిక మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో శనివారం ఆంధ్ర కేసరి 154 జయంతిని పురస్క రించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఓబులు రెడ్డి, సర్పంచి వలి, కోఆప్షన్ మెంబర్ కరిముల్లా , నవులూరి విద్యాసాగర్ , ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఫోటోగ్రాఫర్ల సమావేశం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని కొండేపి రోడ్డులో గల సివిఆర్ కళ్యాణమండపంలో ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భ ంగా 19వ తారీకు ఫోటోగ్రాఫర్ల దినోత్సవం ఆరోజు ప్రోగ్రామ్స్ ఉండటం వలన ఫోటోగ్రాఫర్ల సెలబ్రేషన్ ఈ నెల 24వ తేదీకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా జరుగుమల్లి టంగుటూరు ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు నేడు జరిగే కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఫోటోగ్రాఫర్ల యూనియన్ ప్రెసిడెంట్ చుండి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎస్సై నాగమల్లేశ్వరరావు, తహసీల్దార్ ఆంజనేయులు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు ఉదయం 8 గంటల కు జరిగే ర్యాలీలో మీటింగ్లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 46 మందికి రూ.26, 05,927 లక్షల చెక్కులను పంపిణి చేశారు. ముగ్గురికి ఎల్ఓసీలు, మరో ఇద్దరికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు అందజేశారు. ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయాన్ని మరువకూడదని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని పోతురాజు గడ్డ వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని, బురదను పంచాయతీ కార్మికు లతో కలిసి స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం గద్దం సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ పాయింట్‌ను పరిశీలించిన ఆర్ఎం గద్దం సత్యనారాయణ, కనిగిరి డిపో మేనేజర్ షహనాజ్ బేగం పరిశీలించారు. ఆర్ఎం గద్దం సత్యనారాయణ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు సర్వీసును మహిళలంతా వినియోగించుకోవాలని పల్లె వెలుగు అల్ట్రా పల్లె వెలుగు సిటీ ఆర్డినరీ మెట్రో ఎక్స్ ప్రెస్ ఎక్స్ ప్రెస్ బస్సుల్లో అన్నీ మార్గాల్లో మహిళలకు ఉచిత సేవలు అందించడం జరుగుతుంద న్నారు. జిల్లాలో 485 బస్ సర్వీసులో ఉండగా స్త్రీశక్తి పథకం కింద 324 సర్వీస్‌లో ఉన్నాయని ఇప్పటిదాకా 80వేల ప్రయాణికులు ప్రయాణం చేశారని తెలియజేశారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసు కున్న సంఘటన శనివారం ఉప్పుగుందూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొరిశపాడు మండలం బొద్దువానిపాలెం గ్రామానికి చెందిన మల్లాల శ్రీను (53) ఉప్పుగుందూరు గ్రామానికి ఒక మహిళతో కొంతకాల ంగా సహజీవనం చేస్తున్నాడు గత కొద్దిరోజుల నుండి ఆ మహిళ తనను దూరం పెట్టడంతో మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై రజియా సుల్తానా తెలిపారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తాం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరును స్వచ్ఛ గిద్దలూరుగా తయారుచేసి జిల్లాలో నెంబర్ వన్ స్థానాన్ని సంపాదించేందుకు కృషి చేస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణ బాబులు తెలిపారు. శనివారం స్వచ్ఛ గిద్దలూరు ప్రతిజ్ఞ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు ను రోగాలు లేని స్వచ్ఛ గిద్దలూరుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్ స్టాఫ్ కృషి చేయాలని ఉన్నారు. వర్షాకాలం అంటు రోగాల వచ్చే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యాన్ని ఎప్పటి కప్పుడు మెరుగు పరిచే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మున్సి పల్ కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ గిద్దలూరు ను మిగతా మున్సిపల్ కార్పొరేషన్ ధీటుగా పారిశుద్ధ్య పనులు చేపట్టి స్వచ్ఛ గిద్దలూరు ను సాధిస్తామన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సహకారం వల్ల ఇది సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే స్వచ్ఛ గిద్దలూరు కార్యక్రమంలో భాగంగా ఆయా పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. దంపులు ప్లాస్టిక్ సంచులను తగ్గించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బయ్య కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి యువకుని ఆత్మహత్య



విశాలాంధ్ర-అర్ధవీడు : ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం మోహిద్దీన్ పురం గ్రామంలో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మల్లీ శ్వరుడు అనే యువకుడు గడ్డి మందు తాగి గుంటూరులోని ఓ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత నెల 31వ తేదీన గడ్డి మందు తాగిన మల్లేశ్వరుడు 23 రోజుల తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. వ్యా పారం కోసం కుటుంబ సభ్యులను ఆర్థిక సహాయం చేయాలని మల్లేశ్వరుడు అడగగా అందుకు నిరాకరించడంతో గడ్డి మందు తాగినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు.

విశాలాంధ్ర

సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు

పొగాకు పంట సాగు తాత్కాలికంగా నిషేధం

విశాలాంధ్ర-బాపట్ల : బ్లాక్ బర్లీ,వైట్ బర్లీ పొగాకుపంట సాగును తాత్కా లికంగా నిషే ధించినట్లు జిల్లా కలె క్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఆ మేరకు జి.ఓ. ఆర్ టి నెంబర్: 740 ఉత్తర్వులను ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిందన్నారు. వ్యవ సాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారు లతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు పొగాకు సాగు నిషేధించినట్లు కలెక్టర్ ప్రకటించారు. రైతులంతా ప్రత్యా మ్నాయ పంటలవైపు దృష్టి సారించాలన్నారు.జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్, వ్యవసాయశాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి,లా అధికారి పనిచేస్తారన్నారు. నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలన్నారు.ఒక్క ఎకరా పొగాకు పంట వేయకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులపై ఉందన్నారు.ఎక్కడైనా రహస్యంగా వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు పంటలు వేస్తే వెంటనే పెరికి వేయాలన్నారు. ఈ సమావే శంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యే శ్వరరావు, ఏడి అన్నపూర్ణ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాల యాల వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

విశాలాంధ్ర - అద్దంకి : స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలను శనివారం ప్రకాశం మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక బంగ్లా రోడ్డులోని ప్రకాశం పంతులు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రకాశం పంతులు పరిపాలన దక్షత ధైర్య సాహసాలు త్యాగనిరతిగురించి విశ్రాంత జడ్జి గుండ్లపల్లి వెంకట కృష్ణయ్య కొనియాడారు.కార్యక్రమంలో ప్రకాశం మిత్ర మండలి అధ్యక్షులు ఇల పావులూరి శేష తల్ప సాయి,దేవ పాలన దివాకర దత్తు శ్రీరామ చంద్రమూర్తి మహమ్మద్ రఫీ త్రిమూర్తులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నాగ ఆంజనేయులు, రేపల్లె

ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ సంతాపం



విశాలాంధ్ర-రేపల్లె : భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, పార్ల మెంట్ మాజీ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి పార్టీ రేపల్లె ఏరియా సమితి తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. రేపల్లెలోని పార్టీ కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లా డుతూ సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని కార్మికుల హక్కుల కోసం ,రైతుల సంక్షేమానికి, సామాజిక న్యాయం కోసం త్యాగం చేశారన్నారు.నల్గొండ నుంచి రెండు సార్లు పార్లమెంటు ఎన్నికయ్యారని వారు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన త్యాగం పార్టీ కార్యకర్తలకు మార్గదర్శ కమన్నారు. సుధాకర్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని నాగాంజనే యులు, బాలాజీలు తెలిపారు. సుధా కర్‌రెడ్డి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్య దర్శి బండారు శ్రీనివాసరావు, వైఎఫ్ నాయకులు విష్ణు మొలకల శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి నోచుకోని 'భూసవారిపాలెం'

విశాలాంధ్ర-బల్లికురవ : మండలంలోని ముక్తేశ్వరం పంచాయతీ లోని భూసవారి పాలెం నేషనల్ హైవేకి రెండు కిలో మీటర్ల అంచున ఉన్నది. కానీఅభివృద్ధికి నోచుకోని గ్రామమైంది. గ్రామంలో 200 మంది జనాభా ఉన్నారు. గ్రామంలో అందరూ వ్యవసాయంపై ఆధారపడి వ్యవ సాయం చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటూ ఉంటారు.గ్రామ ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే మట్టిరోడ్లపై నీళ్లు నిలబడటం వలన జారి పడి గాయాలపాల యని వాపోతున్నారు. గ్రామంలో సర్కారు వారి స్కూలు మూతప డటంతో విద్యార్థులను చదివించాలంటే ఐదు కిలోమీటర్లు పంపించవలసి వస్తుందని, అలాగే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో దోమలు విపరీతంగా ఉంటుందని, మంచినీరు సౌకర్యం లేక మూడు కిలోమీటర్ల మోటార్ సైకిల్‌పైవెళ్లి తీసుకురావాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికా రులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను స్పందించి అభివృద్ధి చేస్తారని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర-పర్చూరు : రైతులకు యూరియా అందుబాటులో ఉన్నదని సహాయ వ్యవసాయ సంచాలకులు గొడవర్తి ప్రవీణ శనివారం ప్రకటనలో తెలిపారు. పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్ధన పూడి మండలాలలో వరి, మొక్కజొన్న, పత్తి, మినుము పంటలు సాగు చేస్తున్నార న్నారు.కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో నాలుగు మండలాల్లో యూరియా-969 మెట్రిక్ టన్నులు, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

పొగాకు సాగుపై టాస్క్‌ఫోర్స్

ప్రభుత్వ జీవో జారీ

విశాలాంధ్ర-జె.పంగులూరు : రాష్ట్రంలో నల్ల బర్లి, తెల్ల బర్లి పొగాకు సాగును నిషేధిస్తూ జిఓ ఆర్‌టి నెం:740ను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, సహకార శాఖ ఆగస్టు 22వ తేదిన జారీ చేశారని జెపంగు లూరు మండల తహసీల్దార్ సింగరావు తెలిపారు. ఈ జీవో ప్రకారం మూడంచెల టాస్క్ ఫోర్స్‌ను పొగాకు సాగు నిషేధం కొరకు ఏర్పాటు చేశారని అందులో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ ఛైర్మన్‌గా మండల తహసీల్దార్ రెవెన్యూ శాఖ, కన్వీనర్‌గా మండల వ్యవసాయ అధికారి వ్యవసాయశాఖ, సభ్యులుగా సబ్ ఇన్స్పెక్టర్ పోలీసు శాఖ,వైద్యాధికారి ఆరోగ్య శాఖ,ప్రగతిశీల రైతు రైతు విభాగం నుండి ఉంటారని,వీరు ఆయా గ్రామాలలోని పొగాకు సాగు చేయు రైతులు పొగాకు కంపెనీ ప్రతినిధులు మీడియేటర్లతో సంప్రదింపులు జరపటం,సమావేశాలు ఏర్పాటు చేయడం,తద్వారా ప్రభుత్వ జీవోను వివరిస్తూ పొగాకు సాగును ఆపివేసేలా అవగాహన కల్పించడం, సాగు చేయకుండా పొగాకు ఒప్పందాలు జరగకుండా చూడటం, వంటి విధులు నిర్వర్తిస్తూ 2025-26 సంవత్సరంలో పొగాకు సాగును పూర్తిగా అరికట్టాలని తాసిల్దార్ పోపూరి సింగరావు,మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు.

పరామర్శకు వెళ్తూ..తిరిగిరాని లోకాలకు

- కంటైనర్ లారీ ప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బంధు వులను పరామర్శించేందుకు భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. మార్గంమధ్యలో వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని కంటైనర్ లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైకుపై వెనుక కూర్చొని ఉన్న భార్య లారీ టైర్లు కిందపడి అక్కడికక్కడే దుర్మరణం చెందింది.ఈ సంఘటన సంతమాగులూరు మండలం ఏల్చూరు పంచాయతీ పరిధిలోని రామిరెడ్డిపాలెం వద్ద నార్కెట్ పల్లి-అద్దంకి నామ్ హైవేపై శనివారం చోటుచేసుకుంది.అందిన సమాచారం ప్రకారం పల్నాడు జిల్లా వినుకొండ మండలం గోకనకొండ గ్రామానికి చెందిన గద్దల కోటేశ్వరమ్మ(45),తిరుపాల్ భార్యాభర్తలు.వీరికి సంబంధించిన బంధు వులు నరసరావుపేటలోని ఆస్పత్రిలో ఉన్నట్లు సమాచారం.వారిని పరామర్శిం చేందుకు బైకుపై బయలుదేరారు.వీరి వాహనం రామిరెడ్డిపాలెం సమీపంలోకి చేరుకోగానే,వెనుక నుంచి వస్తున్న కంటైనర్ లారీ బలంగా బైకును ఢీకొట్టింది. ఇదే సమయంలో కోటేశ్వరమ్మ కిందపడటంతో లారీ వెనుక టైర్లు ఆమెపై నుంచి వెళ్లాయి.దీంతో ఆమె శరీర భాగాలు నుజ్జునుజ్జయి మృత్యువాత పడింది. భర్త తిరుపాల్ కూడా తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదంపై సమా చారం అందుకున్న సంతమాగులూరు పోలీసులు ఘటనాస్థలికి హుటా హుటిన చేరుకున్నారు.వెంటనే 108 వాహనానికి తెలియజేశారు.వారు అక్కడికి వచ్చి క్షతగాత్రుడిని నరసరావుపేటకు తీసుకెళ్లారు.అలాగే కోటేశ్వ రమ్మ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టంగుటూరికి ఘన నివాళి

విశాలాంధ్ర-చిన్నగంజాం : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని చిన్నగంజాం తాసిల్దార్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా తాసిల్దార్ జీవిగుంట ప్రభాకరరావు,డిప్యూటీ తాసిల్దార్ సుజాత టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రభా కరరావు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు.కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వర్షాకాల పారిశుధ్యంపై అవగాహన

విశాలాంధ్ర-పర్చూరు: వర్షాకాలం పరిశుభ్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న ప్రాంత ంలో మురుగునీటి నిలువలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన పర్చూరులో పంచాయతీ సిబ్బంది, సచివాల యం సిబ్బంది,అధికారులు పాల్గొని పారిశుధ్యంపై ప్రజలకు అవగా హన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యనారాయణ పరి శుద్ధ కార్మికులు,సిబ్బంది, వివిధ శాఖల అధికారులు చేత స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మ, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ రావు, ఏపీవో రమేష్,పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.స్వచ్ఛ దివస్ కార్యక్ర మంలో భాగంగా పారిశు ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యాల యాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

మాదకద్రవ్యాల నివారణే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-జె.పంగులూరు : మాదకద్రవ్యాల నివా రణే ప్రధాన లక్ష్యం అని జె.పంగులూరు ఎస్సై బి.వినోద్ బాబు అన్నారు.శనివారం మండలంలోని ముప్పవరం హైస్కూల్‌లో విద్యార్థులతో ఈగల్ టీమ్ వారు ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై వినోద్‌బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాలను పూర్తి స్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని,చాలామంది యువత మాదకద్రవ్యాల బారినపడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తిం చాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఈగల్ టీం, ముప్పవరం ప్రభుత్వ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు, జెపంగులూరు స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర-నిజాంపట్నం : రైతులు విచక్షణ రహితంగా పురుగుమందులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి సిహెచ్.విజయ రాజు సూచించారు. శనివారం మండలంలోని ఆమదాలపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మానవులపై పురుగుమందుల దుష్పరిణామాలు గురించి రైతు లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్వో పి.నాగలక్ష్మి,సర్పంచ్ సర్రా కృష్ణ, వీఏఏ నాగమణి,ఎంపీఈఓ నాగరాణి రైతులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజస్థాపన విద్యార్థుల ధ్యేయం

– బాపట్ల పట్టణ సీఐ రాంబాబు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : విద్యార్థులు విద్యతో పాటు సమాజాభివృద్ధి పట్ల కూడా దృష్టి సారించాలని, తమ శక్తియుక్తులను మేధా సంపత్తిని మాదకద్రవ్య నియంత్రణకు కూడా ఉపయోగించాలని తద్వారా ఆధునిక సమాజ నిర్మాతలుగా వాళ్ళు రాణించాలని బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు అన్నారు. వ్యవసాయ కళాశాలలో ఈగల్ టీమ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మాదక ద్రవ్యాల వినియోగం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించబడిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సరదాగా ప్రారంభమైన మత్తుమందుల అలవాటు వ్యసనంగా మారటానికి ఎంతో కాలం పట్టదని అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ పి.ప్రసూన రాణి మాట్లాడుతూతమ బంగారు భవిష్యత్తును నిర్దేశించుకునే వయస్సులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఈగల్ టీం సభ్యులు దుర్గా ప్రసాద్, సతీష్, వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎం.రమాదేవి, డాక్టర్ సి.సంధ్యారాణి, డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, డాక్టర్ అబ్దుల్ సలాం, డాక్టర్ జి.వినయ్ కుమార్, డాక్టర్ విజయకుమార్, ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగ వంతం చేయాలని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అన్నారు. చీరాల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల తోటి చీరాల శాసనసభకు సంబంధించి బూత్ వైజ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో 218 పోలింగ్ బూతులతో పాటు అదనంగా 28 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదన్నారు. ఓటర్ల సంఖ్యని బట్టి ఇంకా పెంచే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో చీరాల మండల తహశీల్దార్ కె.గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కీర్తి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు ఎన్.బాబూరావు, వైసీపీ నాయకులు అంకాల రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు భరణి రావు తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీలో ఏల్చూరు యువతకు ర్యాంకుల పంట

విశాలాంధ్ర-సంత మాగులూరు : ఇటీవల ప్రభుత్వం నిర్వహించినమెగా డీఎస్సీ 2025 పరీక్షా ఫలితాలు శనివారం విడుదల చేశారు. ఈ పరీక్షల్లో సంతమాగులూరు మం డలం ఏల్చూరు గ్రామానికి చెందిన యువకులు సత్తా చాటారు. బీజీటీ సోషల్ జోన్-3లో తన్నీరు శివ నాగేశ్వరరావు టాపర్‌గా నిలిచారు. అలాగే పీడీ జోన్-3లో బత్తుల శివనాగేశ్వరరావు 31వర్యాంక్, జిల్లా మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగ లో బండ్ల శ్రీనివాసరావు 34వ ర్యాంకులను కైవసంచేసుకున్నారు. ఈ ముగ్గురు యువకులు ఉపాధ్యాయ పోస్టులు సాధించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-చెరుకుపల్లి : ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెంద వలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రిటైల్ దుకాణా లను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వాళ్ళతో తనిఖీలు నిర్వహించామన్నారు. దుకాణాల్లోని స్టాకులు, బిల్లులు పరిశీలించారు. గత నెలలో మండలంలో ఆయా సంస్థల ద్వారా నూట పది టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం అన్ని రైతుభరోసా కేంద్రాలలో యూరియా డీఏపీ ఇండెంట్ 280 టన్నులు, యూరియా 150 టన్నులు మార్క్ పేట ద్వారా రానున్న రెండు రోజుల్లో తెప్పించడం జరుగు తుందని తెలిపారు. కావున ప్రతి రైతు ప్రస్తుతం ఎంత మేరకు అవసరమో కావలసినంత వరకు మాత్రమే తీసుకోవాలని అధికంగా కొనుగోలు చేసి నిల్వ చేయరాదని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రామకృష్ణ, ప్రియాంక పాల్గొన్నారు.

అపోహలతో అధిక నిల్వలు చేసుకోవద్దు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : వ్యవసాయ శాఖ చీరాల సబ్ డివిజన్ పరిధిలో గల చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాలలో ఖరీఫ్ సీజన్లో ప్రధానంగా సాగు చేసే వరి పంటసాగు మొదలవుతున్న దృష్ట్యా రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు టి.రత్నకుమారి తెలిపారు. ముఖ్యంగా యూరియా గురించి ఎటువంటి ఆందోళన చెందన వసరం లేదని ప్రైవేట్ డీలర్లతో పాటు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో, రైతు సేవా కేంద్రాలలో కూడా రైతులకు అవసరమైన యూరియా అందజేయబడుతుందని తెలిపారు. అనవసరమైన అపోహలతో ముందస్తుగా తదుపరి అవసరాల కోసం ఎటువంటి అధిక నిల్వలు చేసుకోవద్దని రైతాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలా దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను పాటించాలి

విశాలాంధ్ర-చెరుకుపల్లి : వినాయక చవితి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా జరు పుకోవాలని ఎస్సై టి.అనిల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో వినాయక చవితి నిర్వాహకులకు కీలకమైన సూచనలు సలహాలు అందించారు. నిమజ్జనాన్ని రాత్రి వేళల్లో కాకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. పందిళ్ళు, మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

టంగుటూరి జీవితం భావితరాలకు ఆదర్శం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్య మంత్రిగా పని చేసిన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం భావితరాలకు ఆదర్శమని ఇంచార్జి ఎంపీడీవో ఎన్.కుమారస్వామి అన్నారు. శనివారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రకేసరి, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ కాంతమ్మ, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర-నిజాం పట్నం : పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నిజాంపట్నంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పోరాట పటిమ యువతకు ఆదర్శనీయం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, సైమన్ కమీషన్‌కు ఎదురొడ్డి బ్రిటిష్ వారిని ధీరోదాత్తంగా ఎదుర్కొనడమే కాకుండా స్వాతంత్ర్య సముపార్జనలో ప్రముఖ పాత్రను వహించిన తెలుగు బిడ్డ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట పటిమ, ఆత్మ నిర్భరత యువతకు ఆదర్శనీయమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సభలో తొలుత ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Noorjahan Begum, W/o. Moghal Shahen Sha Baig, R/o.D.No.11-16-150/1A, 9th ward, Rail Pet, Repalle, VTC: Aravapalle(PO), Repalle, Sub-District, Repalle, Old District Guntur, at present Bapatla District, Andhra Pradesh State, PIN Code: 522265, Mobile No.9849848017, My name is Noorjahan Begum, after my marriage as Noorjahan Begum @ **Moghal Noorjahan (New Name)**. Hence forth I am being also called as **Moghal Noorjahan** for all purpose.

కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-కొల్లూరు : వరదల కారణంగా పంట దెబ్బతినడంతో కొల్లూరు మండలం పోతర్లంకకు చెందిన కౌలు రైతు ఈదుపుగంటి మురళీకృష్ణ (37) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి చికిత్స పొం దుతూ శనివారం ప్రాణాలు కోల్పోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సాగు నిమిత్తం తెచ్చిన లక్ష రూపాయలు అప్పు తీర్చేదారి తెలియక మృతుడు ఈ నెల 17న కలుపు నివారణ మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ప్రైవేటు వైద్యశాలకు తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. అధికారులు మృతుని కుటుంబ సభ్యులు తెలి పిన వివరాలు ప్రకారం ఇటీవల కృష్ణా నదికి సంభవించిన వరదల కారణంగా పోతర్లంక పరిధిలోని పంట పొలాలు చాలా వరకు ముంపున గురయ్యాయి. వీటిలో మురళీ కృష్ణ కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న సుమారు 6 ఎకరాల అరటి, పసుపు, కందపంటలు కూడా ఉన్నాయి. దీంతో అతడు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. మృతునికి భార్య, 11 సంవత్సరాల కుమార్తె, 7 సంవత్సరాల కుమారుడు ఉన్నారు. మృతుని సోదరుడు జయకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అమర వర్ధన్ తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం

– వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, ప్లాస్టిక్ వస్తువులను విచ్చల విడిగా వాడటం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్యం పర్యావరణంపై కలిగే ప్రభావాలపై అవగాహన ర్యాలీని వ్యవసాయ కళాశాలలో ఆమె ప్రారంభించారు. ఈ ర్యాలీ వ్యవసాయ కళాశాల నుంచి గడియార స్తంభం సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం అంటూ నినాదాలు ఇచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ నిర్వహణలో నిర్వహించిన ఈ ర్యాలీలో జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం. రమాదేవి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పరిశుభ్రతకు ఉపయోగకరం

విశాలాంధ్ర-కర్లపాలెం : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు మండల లోని గ్రామాల పరిశుభ్రతకు ఉపయోగకరం అని కొత్త నందాయపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో సర్పంచ్ అట్ల వెంకటేశ్వ రమ్మ అయ్యప్ప రెడ్డితో కలిసి సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు.

ఒంగోలులో మహాసభలకు తరలిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-మార్కాపురం : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 28వ రాష్ట్ర మహాసభ సందర్భంగా ఒంగోలు నగరంలో జరుగు భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు మార్కాపురం నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు అందె నాసరయ్య, నియోజక వర్గ పార్టీ కార్యదర్శి ఎస్‌కె కాసీంల ఆధ్వర్యంలో 35 వాహనాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజర య్యేందుకు ఉదయం నుండే పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల సభ్యులు ముఖ్య ంగా మహిళలు పార్టీ గుర్తుతో కూడిన చీరలు ధరి ంచి పొదిలిలోని సీపీఐ ఆఫీస్, కొనకనమిట్లలో గుజ్జుల యల్లమందారెడ్డి ఆఫీస్, మార్కాపురం పట్ట ణంలో పూలసుబ్బయ్య శాంతి భవన్‌కు చేరు కోవడం విశేషం. అలాగే యువకులు కూడా రెడ్ కలర్ టీషర్ట్‌లు ధరిం చారు. ఒంగోలు లో జరుగు సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయా లని వర్ధిల్లాలి సీపీఐ ప్రజా సంఘాల ఐక్యత వర్ధిల్లాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయ కులు అందె నాసరయ్య మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగుతున్న 28వ రాష్ట్ర మహా సభలు ఒక చారిత్రాత్మక ఘట్టం లాగ నిలచి పోనున్నాయని ఆయన అన్నారు. కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజిలేని పోరాటాలను కొనసాగి స్తున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ మన జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం హర్షణీయమని అన్నారు. పార్టీ పిలుపు మేరకు బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యతు కర్తవ్యాలకు సంబం ధించిన పోరాటాలకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అందె నాసరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న, పార్టీ నాయకులు దుప్పట్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఒంగోలు పట్టణంలో రంగ రంగ వైభవంగా ప్రారంభమైన సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి తండోపతండాలుగా తరలివచ్చారు. అందులో భాగ ంగా ముండ్లమూరు మండలంలోని మారళ్ళ గ్రామం నుండి సీపీఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు కార్య కర్తలు అభిమానులు వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎర్రి బోయిన కోటయ్య, దాకా కన్నా రెడ్డి, షేక్ సైదా హసన్ సాహెబ్, సుంకర త్రిపుర రెడ్డి, మేకల కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, గోలి రమణయ్య, కొనిధన రాధా, పోతిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎర్రిబోయిన అన వయ్య, మర్రిపూడి వెంకటరావు, కొర్ర పాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఒంగోలులో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 28వ రాష్ట్ర మహా సభలకు సీపీఐ కార్యకర్తలు, నాయకులు, శనివారం ర్యాలీగా బయలుదేరి మహాసభలకు వెళుతూ స్థానిక నటరాజ్ సెంటర్ వద్ద కామ్రేడ్ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, మార్కా పురంను జిల్లాగా వెంటనే ఏర్పాటు చేయాలని స్థానిక సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరిం చాలని కోరుతూ సీపీఐ పార్టీ నాయకులు, కామ్రేడ్ సీపీఐ పార్టీ జెండాలు కట్టుకొని, వాహనాలలో బయలుదేరి ఒంగోలు సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ కార్యకర్తలు, ఏఐటీ యూసీ, నటరాజ్ ముఠా కార్మికులు, ఏపీఎస్‌ఆర్టీసీ ముఠా కార్మికులు, పూర్ణ కంటి తిరుమలయ్య, మానేపల్లి విశ్వరూపా చారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకే అంకితంగా ఉద్యమోత్సాహం

విశాలాంధ్ర - కనిగిరి : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా శని వారం ఒంగోలులో నిర్వహించిన బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గం సీపీఐ నేతలు, ప్రజా సం ఘాల ప్రతినిధులు, రైతు సంఘాల కార్యకర్తలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు భారీగా హాజరయ్యారు. వివిధ వాహనాలలో జెండాలు పటా కాలు పట్టుకుని ఊరేగింపుగా వారు ఒంగోలు చేరు కున్నారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రాంతంలో మృతి చెందిన సీపీఐ ఉద్యమ వీరుల స్మారక స్థూపాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి, ఉద్యమ త్యాగాలకు నివాళులర్పించారు. నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి సయ్యద్ యాసిన్ ఎర్రజెండా ఎగురవేసి ర్యాలీకి నాంది పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు పార్టీ శక్తిని మళ్లీ ప్రజల్లోకి చొప్పించేందుకు, సామాజిక న్యాయం, రైతు, కార్మిక హక్కుల కోసం కొనసా గు తున్న పోరాటాలకు దిశానిర్దేశం చేస్తాయి అని అన్నారు. సీపీఐ కార్యకర్తల ఉత్సాహం, ప్రజా సంఘాల బలమైన మద్దతు రాష్ట్ర మహాసభలకు నూతన శక్తిని అందిస్తోందని నాయకులు తెలిపారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఒంగోలులో జరిగే సీపీఐ 28 రాష్ట్రాల మహాసభలో భాగంగా భారీ ర్యాలీ బహిరంగ సభకు సీఎస్‌పురం మండలంలోని సీపీఐ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె వై పెద్ద మస్తాన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయ వంతం కోసం మహాసభలకు ఒంగోలుకు వెళ్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సీపీఐ దేశానికి దిక్సూచిగా మారనుందని, సోషలిస్ట్ సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం రాష్ట్రంలో, దేశంలో సీపీఐ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, దానికి మహాసభలే నిదర్శమన్నారు. కార్యక్రమంలో మండల సీపీఐ నాయకులు ఎస్‌కేవై చిన్న మస్తాను రమేష గువ్వల నరసిం హులు నారాయణ కార్యకర్తలు అభిమానులు మహాసభలకు తరలి వెళ్లారు.

విశాలాంధ్ర - సంతమాగులూరు : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు నగరంలో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఈ మహాసభలకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ ముస్తఫా, సంతమాగులూరు మండల సమితి కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక వాహనాల్లో ఒంగోలుకు తరలివెళ్లారు. ముందుగా పుట్టావారిపాలెంలో వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు,ఏల్చూరులో మహిళా సమాఖ్య బాపట్ల జిల్లా కోకన్వీనర్ మేకల వెంకాయమ్మ సమక్షంలో కార్యకర్తలు, సానుభూతిపరులతో జన సమీకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ రాష్ట్ర మహాసభలను తొలిసారిగా ఒంగోలులో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు మేకల రమణయ్య, నక్కా ధనలక్ష్మి, సీనియర్ నేతలు మొగిలి వెంకటేశ్వర్లు, షేక్ లాల్ బాషా, షేక్ మౌలాలి, చీదర్ల కొండయ్య, షేక్ షంషూన్‌బి, బూదాల వీరయ్య,మల్లెల ఏసోబు, షేక్ నాగూర్ వలి, మౌలాబి, గ్రామ నాయకులు షేక్ షరీఫ్, మాదాల యల్లమందయ్య, మల్లెల చింతలయ్య, పోలెబోయిన పోలయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బాపట్ల : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్నారు. శనివారం ఈ మహాసభలకునాయకులు ప్రత్యేక వాహనాల్లో ఒంగోలుకు తరలి వెళ్లారు. బాపట్ల మండలం బస్సును సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సిపిఐ జండాను ఊపి ప్రాంభించారు.